RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి143 పేజీలు 04 శనివారం08నవంబర్2025






# షుగర్‌వ్యాధి ఉంటే వీసా రానట్టే...

**మన సాక్షి గొంతుక డెస్క్** అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మధుమేహం, బీపీ, ఊబకాయం, గుండెజబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి వీసా తిరస్కరించేలా ట్రంప్ సర్కారు మార్గదర్శకాలు రూపొందించింది. అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటికే ఈ నూతన మార్గదర్శకాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంబసీలు, కాన్సులార్ కార్యాలయాలకు పంపించిందట. దీర్ఘకాలిక రోగాలు ఉన్న విదేశీయులను అమెరికా ప్రభుత్వ ఖజానాకు భారంగా పరిగణించి వీసా తిరస్కరించాలని సూచించింది. వృద్ధాప్యం లేదా ఆరోగ్య కారణాల వల్ల అమెరికా ప్రభుత్వ వైద్య సాయంపై ఆధారపడే అవకాశం ఉన్న విదేశీయులను ఆ మేరకు వర్గీకరించాలని సూచించింది

# ఓటమి భయంతోనే వ్యక్తిగత దాడి..


**మన సాక్షి గొంతుక డెస్క్** రెండేండ్ల కాంగ్రెస్ అరాచకపు పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధిచెబుతారన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనలో చేసిందంతా విధ్వంసమేనని..సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో అన్నారు.బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ చూస్తున్నారన్నారని..ఓటమి భయంతో వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు



# వీధి కుక్కలపై సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

**మన సాక్షి గొంతుక డెస్క్** వీధికుక్కల దాడులు పెరగిపోవడంతో సుప్రీం కోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తక్షణమే తొలగించి, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత ఆశ్రయాలకు మార్చాలని ఆదేశించింది.స్థలాల్లో కుక్కలను మళ్లీ విడుదల చేయకూడదని స్పష్టం చేసింది. అలా చేస్తే తమ ఆదేశాలకు ప్రయోజనం ఉండదన్నారు.






# రాకపోకలకు అంతరాయం


మన సాక్షి గొంతుక డెస్క్ దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో గురువారం ఉదయం చోటుచేసుకున్న సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలు ఒక్కసారిగా నిలిచిపోయాయి.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సర్వర్‌లో తలెత్తిన ప్రధాన సాంకేతిక లోపం వల్ల ఈ అంతరాయం ఏర్పడింది. ఈ గ్లిచ్ ప్రభావంతో ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లోనే 100కు పైగా విమానాలు ఆలస్యం అయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

# సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న...



మన సాక్షి గొంతుక డెస్క్ తాను జూబ్లీహిల్స్ ప్రచారానికి రాకపోయినా, సోషల్ మీడియాలో అంతకన్నా ఎక్కువ ప్రచారం చేస్తున్నానని ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.






# సన్న బియ్యంతో సీఎం చిత్రపటం

**మన సాక్షి గొంతుక డెస్క్** సీఎం రేవంత్ రెడ్డి పేదల కోసం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని గుర్తు చేస్తూ, 57 ఏండ్ల సీఎంకు గుర్తుగా 57 కిలోల సన్నబియ్యంతో ఆయన చిత్రపటాన్ని సృజనాత్మకంగా రూపొందించారు.



# కేటీఆర్, కిషన్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్..

మన సాక్షి గొంతుక డెస్క్ ఫ్యూచర్ సిటీని, మెట్రో విస్తరణను, ఎలివేటెడ్ కారిడార్‌ను కుట్రపూరితంగా బ్యాడ్ బ్రదర్స్ అయిన కేటీఆర్, కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వీరిద్దరిని హైదరాబాద్ ప్రజలు బ్యాడ్ బ్రదర్స్‌లాగే పరిగణిస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కొల్లగొట్టి కేసీఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అక్రమ సంపాదనతో ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకున్నారని ఆరోపించారుజూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని బలంగా కోరుతున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీఆర్ అనే ఒక విషపురుగుకు కిషన్ రెడ్డి ఎందుకు లొంగిపోయాడో తెలియడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు



# అభివృద్ధి చూపించి ఓట్లు అడగాలి

**మన సాక్షి గొంతుక డెస్క్** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 24 నెలల కాలంలో చేసింది ఏమీ చెప్పుకోవడానికి లేకపోవడంతోనే పాత కాలం కథలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన 24 నెలల పాలన కాలంలో చేసిన అభివృద్ధిని చూపించి సంక్షేమ పథకాల అమలు చూపించి ఓట్లు అడగాలని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు అనిసబ్బండ వర్గాలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేశారన్నారు. రెండు సంవత్సరాల పరిపాలనలో మోసం చేసిన విద్యార్థులు యువకులు రైతన్నలు పారిశ్రామికవేత్తలకు చేసిన మోసాన్ని చూసినందుకు రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌కు ఓటు వేయాలా అని కేటీఆర్ ప్రశ్నించారు.



## టి వి 5 మూర్తిపై కేసు నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 7 హైదరాబాద్ టి వి 5 మూర్తి తన ఫోన్ ట్యాప్ చేసి, తన వ్యక్తిగత వివరాలు టెలికాస్ట్ చేస్తూ రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించిన ఏపీ మాజీ మంత్రి కాకాని వెంకటేశ్వరరావు కుమారుడు, నటుడు ధర్మ సత్యసాయి మహేష్ మహేష్‌తో ఉన్న విభేదాల నేపథ్యంలో, టి వి 5 మూర్తితో కలిసి మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అతని భార్య గౌతమి చౌదరి ఈ నేపథ్యంలో తన ఫోన్ ట్యాప్ చేసి, వ్యక్తిగత విషయాలను టీవీలో టెలికాస్ట్ చేసి, రూ.10 కోట్లు ఇవ్వాలని మూర్తి బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నటుడు మహేష్ కోర్టు ఆదేశాలతో ఎ1 గా గౌతమి చౌదరి, ఎ2 గా టి వి 5 మూర్తిని చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహేశ్వరం నియోజకవర్గం నడుకుడా శివ, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించండి నడికుడ శివ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. జూబ్లీహిల్స్ లో ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం నాయకులు ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అంటూ ప్రభుత్వం ఏర్పడ్డ నుండి అమలు చేసిన పథకాలు.. మహిళలకి ఉచితంగా ఫ్రీ బస్, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేదలకు సన్న బియ్యం, లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచడం జరుగుతుందని జూబ్లీహిల్స్ లో ఇంకా అభివృద్ధి జరగాలంటే.. నవీన్ యాదవ్ కి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని నడికుడా శివ ఓటర్లను విజ్ఞప్తి చేయడం జరిగింది

# ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 7 హైదరాబాద్ ఫీజు రియాంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలు మూతపడి విద్యార్థుల భవిష్యత్తు అగమ్యాగోచరంగా మారిందని తక్షణమే ఆ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో ముఖ్య బీసీ నాయకులతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు మూతపడ్డాయని ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ తో డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాల యాజమాన్యాలు బంద్ నిర్వహించడం అత్యంత బాధాకరమని గత రెండు సంవత్సరాల కాలంగా వారికి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం సరికాదని, ఉపముఖ్యమంత్రి మధ్యవర్తిత్వం వహించినా ఫలితం లేకుండా పోయిందని, కొన్ని విద్యాసంస్థలు తమ హాస్టల్లో ఉన్న విద్యార్థులను ఇళ్లకు పంపించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోవడంతో వారికి మరో మార్గము లేక సమ్మెకు దిగారని ఫీజు బకాయిలు అడిగితే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం బాధాకరమైన విషయం అని పెద్దన్నలా అండగా ఉండాల్సిన ప్రభుత్వం విజిలెన్స్ పేరుతో బెదిరించడం సరికాదని ఏవైనా కాలేజీలు ఫీజు రియాంబర్స్ మెంట్ దుర్వినియోగం చేశారని ప్రభుత్వం భావిస్తే దాని కారణం కాలేజీ మాన్యాలతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన తహసిల్దార్ కూడా కారణమని ప్రభుత్వం వారిని కూడా బాధ్యులు చేయాలని ఆయన కోరారు.సిబ్బందికి జీతాలు ఇచ్చుకునే దుస్థితిలో విద్యాసంస్థలు యాజమాన్యాలు లేవని అలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన విద్య అందించడం ఎలా సాధ్యం అవుతుందని కొత్త ప్రభుత్వ ఏర్పడి రెండేళ్లుగా కావస్తున్నా ఇంతవరకు వారికి ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదని కాలేజీ యాజమాన్యాల గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 1500 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రితో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేస్తాం అన్న హామీ కూడా అమలు కాలేదని సుమారు పదివేల కోట్ల రూపాయలు బకాయి లో ప్రభుత్వం అందులో కనీసం సగం మేరకైనా నిధులు విడుదల చేయాలని గత ప్రభుత్వాలు ఎంతో ఉన్నత ఆశయాలతో చేపట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వ నిర్వీర్యం ప్రభుత్వం చేస్తుందని ఈ ఏడాది విద్యారంగానికి కేటాయించిన23 వేల కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు చేసిందో ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య రావుల సత్యం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ రామిశెట్టి కోటయ్య శీలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి





స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 07, (మనసాక్షి గొంతుక):మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఘన్‌పూర్ రిజర్వాయర్ లో 9లక్షల 26వేల చేప పిల్లలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే వదిలారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా ఏటా సుమారు నాలుగు వందల టన్నుల చేపల ఉత్పత్తి చేస్తూ దాదాపు నాలుగు కోట్ల రూపాయల విలువైన చేపలు మార్కెట్లోకి వస్తున్నాయి అని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం పెరగడం కోసం చేపలను పెంచడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం, రవాణా సౌకర్యాలు కల్పించేలా అధికారులను సూచించారు. రిజర్వాయర్ పరిధిలో 319 మహిళా సంఘాల సభ్యులు, 700 మంది మత్స్యకార సంఘ సభ్యులు, మరో 300 మంది సభ్యత్వం కోసం ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు. మొత్తం 1300 మంది మత్స్యకారులు నెలకు పదివేల రూపాయలకు పైగా సంపాదించే స్థాయికి చేరుకోవడం సంతోషకరమని తెలిపారు. ఆగస్టు నెలలో చేప పిల్లలను వదిలే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుజిల్లాలోని మొత్తం 736 చెరువులు, 9 రిజర్వాయర్ లలో 2 కోట్ల 72 లక్షల చేప పిల్లల విడుదల లక్ష్యం కాగా ఈరోజు లాంచనంగా ప్రారంభించామని అన్నారు. ఈ చేప పిల్లల విడుదల వల్ల 190 మత్స్యకారుల సహకార సంఘాల్లోని 19 వేల సభ్యులతో పాటు వీరి మీద ఆధారపడ్డ దాదాపు 80 వేల మత్స్య కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో డివిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారి రానాప్రతాప్ మత్స్య పరిశ్రామిక సంఘం నేతలు నీల సోమన్న, నర్సమ్మ, నీల రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్టార్ ను వెంటనే విధులనుండి తొలగించాలి



మన సాక్షి గొంతుక /బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో రిపోర్టర్ పెల్లి మెల్లి సురేష్. తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీ కృష్ణ మరియు నరేందర్ డిమాండ్చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు ఎక్స్ క్రేసియా ప్రకటించాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలివి సి రిజిస్టార్ లు బాచుపల్లి విశ్వవిద్యాలయంలో వారంలో కేవలం రెండు రోజులు మాత్రమే విధులకు హాజరువుతున్నారు నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయం నుండి మాత్రమే అన్ని వ్యవహారాలు నడిపిస్తున్నారు బాచుపల్లి విశ్వవిద్యాలయం కి గాలికి వదిలేశారు గతంలో విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కొరకు హాస్పిటల్ ఉండేది ఈ అధికారులు వచ్చి హాస్పిటాలు తీసేశారు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతలేని భోజనాన్ని ఇస్తూ హక్కులు అడిగిన వారిపై అనేక రకాలుగా వేధిస్తున్నారు విద్యార్థిని విద్యార్థులు తమ హక్కులను అడిగితే వారిని టార్గెట్ చేసి వారు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా హింసిస్తూ వేధిస్తున్నారు ఇలాంటి మీరు చేసిన అవినీతి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ మందలించిన కూడా వీరి అక్రమాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయిఇలాంటిఅధికారుల అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విద్యాలయ రిజిస్టార్ హన్మాంతారావు మరియు వెల్దండా నిత్య నందరావు ఉపాధ్యక్షుల వేధింపుల కారణంగా సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో చదువుతున్న పరశురాములు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు ఆ శవాన్ని కూడా తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా గాంధీ ఆసుపత్రికి తరలించారు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో వైస్ ఛాన్సర్ వెల్దండ నిత్యానందరావు మరియు రిజిస్టర్ హనుమంతరావుల అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనిఅక్కడ పరిశోదనా చేస్తున్న పీహెచ్డీ విద్యార్థులు మరియు గెస్టుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు వారికి జరిగిన అన్యాయం పై జాతీయ గిరిజన కమిషన్ ను సంప్రదించగ కమిషన్ వీరి అవినీతి అక్రమాలపై విచారణ జరిపి మందలించినదిఇలాంటి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వి, సి, రిజిస్టార్ లపై తగు చర్యలు తీసుకొనివెంటనే విధులనుండి తొలగించాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి పరుశురాం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీకృష్ణ మరియు పలు విద్యార్థి సంఘాల నాయకులు , యూనివర్సిటీ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు .

# జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్ళు



జగిత్యాల జిల్లా నవంబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో నిర్వహించిన జాతీయ గీతం ఆలాపన,150 మీటర్ల జాతీయ పథకని విద్యార్థుల తో ర్యాలీని చేశారు.ఒకేసారి సామూహిక జాతీయ గీతం గేయం ఆలాపించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ దేశప్రజల హృదయాల్లో జాతీయవాదం యొక్క శాశ్వత



జ్వాలనురగిలిస్తూనే ఉందని నేటికీ యువతలో ఐక్యత, దేశభక్తి,నూతన శక్తికి మూలంగా ఉందని అన్నారుఈ కార్యక్రమం లోలీడ్ ఇండియా ఆర్గనైజర్ తాడూరి శ్రీనువాసు,వి హెచ్ పి పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, ఉపాధ్యాయులు రామకృష్ణ రావు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి' కట్ట మహేష్,చెవులమాద్ది శ్రీనివాస్, పోనగటిరాజా రత్న,చౌటపెల్లి తిరుపతి'నల్ల సతీష్ రెడ్డి, భోజనపు శ్రీనివాస్,తూర్పటి అంజి, సిరికొండ తిరుపతి,బోనగిరి మల్లారెడ్డి,గంగాధర మధుసూదన్,అంకం లింబాద్రి'పాత సంతోష్ అందే అజయ్, గోపు రాకేష్, ప్రజా ప్రతినిధులు,పోలీస్ అధికారులు, వివిధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (2025 నవంబర్ 07) : సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారి దర్శనానికి విచ్చేసిన బిసి కమిషన్ చైర్మన్ జి నిరంజన్, బిసి కమిషన్ మెంబెర్ టీ సురేందర్ వారి వారి కుటుంబ సభ్యులతో విచ్చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి టీ వెంకటేష్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, కొమురవెల్లి మండల తహశీల్దార్, కొమురవెల్లి ఎస్సై రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విలేకరుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని డిఈఓను కోరిన అన్వేషణ ప్రతినిధి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:)మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా:అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా విద్యా అధికారి ఐ.విజయకుమారి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పని చేస్తారని,చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్య ఖర్చులు భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రభుత్వం,విద్యాశాఖ తరపున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.డిఈఓ ఐ. విజయకుమారి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ,పైస్థాయి అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ:– విద్య అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యతను నిర్వర్తిస్తారు.అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అన్నారు.



## ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూర్, నవంబర్ 07, (మనసాక్షి గొంతుక):గండిరామారం ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూరు మండలంలో గండి రామారం పంపు హౌస్ ఎత్తిపోతల పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సాగుకు నీటిని అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా వేల ఎకరాల భూమికి నీటి సదుపాయం లభించబోతోందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును సమయానికి పూర్తి చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## చేగుంట మండల కేంద్రంలో ఘనంగా వందేమాతర గీతం కార్యక్రమం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 7 వందేమాతరం రాసి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆదేశాల సంసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో వందేమాతర గేయాన్ని విద్యార్థులతో సహా ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఆలపించారు. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడుతూ వందేమాతర గేయం భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో జాతీయ స్ఫూర్తిగా నింపిందని, అది రచించి 150 సంవత్సరాలు పోతున్న సందర్భంగా మనమందరం పాడడం చాలా సంతోషమని వారన్నారు. చేగుంట ఎం ఈ ఓ నీరజ మాట్లాడుతూ వందేమాతరం వ్రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భారతదేశం ప్రపంచంలో భారతదేశం విశ్వ గురువుగా ఎదగడానికి అందరం ప్రయత్నం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వర్, రఘుపతి, చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్, మనోహర్ రావు, సురేందర్,రాధ, సరస్వతీ, శారద, శ్రీవాణి, రమాదేవి, రమా, రేఖ, భవాని, ఉమా, ఉమామహేశ్వరి, హిమా వర్ష, మౌనిక తదితరులు పాల్గొన్నారు

# కొమురవెల్లి లో ఘనంగా జాతీయ గేయాలాపన!

**వందేమాతరం అనే ఐదు అక్షరాలు ఈ వేద భూమిపై పంచాక్షరి మంత్రంగా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి**

కొమురవెల్లి ఎంపీడీవో బండి లక్ష్మప్ప



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (2025 నవంబర్ 07): స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేడుక సందర్భంగా శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ ఉద్యమ మహనీయులకు నూతన ఎంపీడీవో బండి లక్ష్మప్ప నివాళులర్పించి సిబ్బంది నాయకులతో కలిసి జాతీయ గేయాలాపన చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో బండి లక్ష్మప్ప మాట్లాడుతూ దేశం నాకేమిచ్చిందని దూషించుట దోషం దేశానికి ఏమిస్తే తీరును రుణ శేషం. దేశభక్తి కలిగిన ప్రతీ పౌరుడు ఆలోచించే విధానం ఇదే అని, అలాంటి ఆలోచన సరళిని భారతీయుల్లో పెంపొందిపజేసిన మంత్రాల్లో ముఖ్యమైంది వందేమాతరం అని. ఒకసారి నరనరాన జీర్ణించుకుపోతే తరాలు మారినా తరగని ఆస్తి ఏదైనా ఉంది అంటే దేశభక్తి మాత్రమే అని, స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి అందరినీ ఏకం చేసిన నినాదాల్లో ఇది ఒకటని, ఇది కేవలం పాఠశాల ప్రార్థనా సమయంలో కాకుండా యువత నరనరాన ఇంకిపోవాలని, తరాలు మారిన దేశభక్తికి వారధిగా నిలవాల్సింది ఇలాంటి మాతృభావన కలిగించే గేయాలే అన్నారు. దేశభక్తే కాదు సామాజిక బాధ్యత, మానవతా విలువలు, దేశ ప్రకృతి సౌందర్యాన్ని కొనియాడే ఇలాంటి గేయాలే భావి భారతాన్ని సరిగ్గా నిర్మించగల అన్నారు. వందేమాతరం అనే ఐదు అక్షరాలు ఈ వేద భూమిపై పంచాక్షరి మంత్రంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని, తరాలు మారిన ఈ కర్మభూమిపై పుట్టిన ప్రతీ భారతీయుడి గొంతులో ఈ విశాల భావాజాల నినాదం మార్మోగుతూనే ఉండాలనేది ప్రతీ దేశభక్తుడి ఆకాంక్ష అని ఎంపీడీవో బండి లక్ష్మప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస వర్మ, కొమురవెల్లి పంచాయతీ సెక్రెటరీ హరి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బొచ్చు ఎల్లయ్య, చింతల రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు.



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని..ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.1875లో ప్రముఖ సాహితీవేత్త,దేశభక్తుడు బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన గేయంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆయన రచించిన ఆనందమఠం నవలలో ఈ గేయం తొలిసారిగా చోటుచేసుకుంది.భారతమాత పట్ల అపారమైన మమకారం,గౌరవం ఈ గీతంలో ప్రతిబింబిస్తుందని విద్యార్థులు వివరించారు.కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మనాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం భారతీయులలో జాతీయ చైతన్యాన్ని నింపిన పవిత్ర గీతం అని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి శైలమ్,కారోబార్ శంకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి,దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని అలరించారు.చివరగా అందరూ ఏకస్వరంతో వందేమాతరం... వందేమాతరం...! అంటూ దేశభక్తి జ్వాలను రగిలించారు.ఎం. ధర్మనాయక్, ప్రధానోపాధ్యాయులు, ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి



# గడపగడపకు ప్రచారం.

## ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహం


( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్‌గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ,ప్రతి దుకాణానికి వెళ్లి వివరించామని తెలిపారు.పార్టీ కోసం ప్రాణమిచ్చే కార్యకర్తలు ఇక్కడ కనిపిస్తున్నారని,ప్రజలు కాంగ్రెస్‌పై చూపుతున్న అభిమానం చూస్తుంటే పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.పొద్దున్నుంచి సాయంత్రం వరకు తిరుగుతున్నా మాకు అలసట అనిపించదు.ప్రజల్లో ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ తప్పక గెలుస్తుందన్న నమ్మకం మరింత పెరుగుతోంది అని నర్సింహా తెలిపారు.ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సంగం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంతరెడ్డి,జల.కృష్ణ తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ( ఎమ్మెల్సీ కవిత) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.. ఎక్కడికి వెళ్తున్నారు.. వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు.అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం (చేవెళ్ల బస్సు రోడ్ ఆక్సిడెంట్) జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు.రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు (తండూర్) లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంలో గ్రంధాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు ఉన్నారు.



### వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న... ఇంచార్జ్

# జిల్లా కలెక్టర్ డా.శ్రీజ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా.పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా.పి. శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి,భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు.ఈ గీతం మన దేశ ఐక్యత,సౌభ్రాతృత్వానికి ప్రతీక అని,ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు.వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు,స్థానిక సంస్థలు,ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# సుశ్రుత గ్రామీణ వైద్యులు

నవంబర్ 7 మన సాక్షి గొంతుకఆత్మకూర్ మండల కేంద్రంలోని తిరుమల డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని అవిశెట్టి మధు వివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్ లో జరిగింది,ఈ వివాహా కార్యక్రమానికి సుశ్రుత గ్రామీణ వైద్యులు విచ్చేసి నూతన వధూవరులు మధు జ్యోతి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బిఎల్ నారాయణ,మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్, మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్,సుశ్రుత గ్రామీణ వైద్యులు అత్రి,శ్యామ్ బాబు,ఉపేందర్, చందు,శ్రావణ్, ప్రభాస్,తిరుమల ల్యాబ్ ఇంచార్జ్ తిరుమలేష్,గణేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు,



# చెకుముకి ఎగ్జామ్ అనేది పిల్లలలో నైపుణ్యాలను పెంపొందిస్తుంది

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి టెస్ట్ నిర్వహించారు.ఈ ఎగ్జామ్ 8వ,9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు.కరెస్పాండంట్ అన్సార్ పాషా స్కూల్ కి వచ్చిన చెకుముకి టెస్ట్ పోస్టర్ ని విడుదల చేసారు.క్వశ్చన్ పేపర్స్ సీల్ ని తెరచి సంబంతిత సబ్జెక్టు టీచర్స్ కి అందించారు.ఈ పరీక్ష 2 గంటల నుంచి 3గంటల వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ చెకుముకి ఎగ్జామ్ అనేది పిల్లలలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంత గానో దోహదపడుతుందని అందులోని ప్రశ్నలు పిల్లలను ఆలోచింపచేసే విధంగా ఉన్నాయని ఈ పరీక్ష నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక ఖమ్మం వారిని అభినందించారు.ఈ పరీక్ష కరెస్పాండంట్ అన్సార్ పాషా ప్రిన్సిపాల్ శ్వేత సంబంధిత అధ్యాపకులు అయిన వెంకటేశ్వర్లు వెంకట్ నాగుల్ మీరా,ప్రసీత,శాంతా ఆధ్వర్యంలో జరిగింది.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన విలేకరులు

నవంబర్ 7 మన సాక్షి గొంతుకరామన్నపేట మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో అవిశెట్టి మధు జ్యోతిల వివాహానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూరు మండల కమిటీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఆత్మకూరు వార్త విలేఖరి కాడిగళ్ళ వెంకటేష్,తిరుమలేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,



# రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: పొలంబడి కార్యక్రమంలో భాగంగా యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు (ఐపీఎం) అందించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పర్యవేక్షణలో గత కొన్ని వారాల నుండి క్షేత్రస్థాయిలో టమోటో పంట వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చే వరకు పాటించవలసిన అన్ని సస్య రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సిఐపిఎంసి ఇన్చార్జి వెంకట రెడ్డి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ పురుగుమందులు వాడేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తల గురించి విషయాలు చెప్పి, ట్రైకోగ్రామా గుడ్డు పరాన్న జీవిఉపయోగం గురించి వివరించి ఐపీఎం కిట్ ఉపయోగాలు చూపించారు. ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు రెక్కల పురుగు పై నిఘా పెట్టటానికి లింగాకర్షక బుట్టలు వాడాలని చెప్పి, ఎన్ పిఎస్ఎస్ మొబైల్ యాప్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీనాథ్, విస్తరణ అధికారి శ్వేత,గ్రామ రైతు సోదరులు పాల్గొన్ని, రైతులు పొలంబడి కార్యక్రమాన్ని అభినందించారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవంబర్ 7 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లేశం అనారోగ్య కారణంగా మృతి చెందారు, వారి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అనంతరం ఆలేరు శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రేరణతో,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతుడి కుటుంబానికి 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల శాంతి నిలయంలో అన్న వితరణ

**మన సాక్షి గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల పరిధిలోగల గోవిందాపురం(ఏ) గ్రామానికి చెందిన రోళ్ళకంటి లెయాన్సిక సెసిరో ఫస్ట్ బర్త్ డే సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని  మానసిక వికలాంగుల శాంతి నిలయంలో అన్న వితరణ చేసిన గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన రోళ్లకంటి రమేష్ సునీత దంపతులు శాంతి నిలయం సిస్టర్స్ లెయాన్సక సెసిరో ను ఆశీర్వదించి రమేష్ సునీత దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను చేయాలని రోళ్ళకంటి రమేష్ సునీత దంపతుల కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రోళ్ళకంటి రమేష్ సునీత కుటుంబ సమేతంగా బంధుమిత్రులు తో పాల్గొన్నారు.

## డా.చుక్క సత్తయ్య గారి విగ్రహావిష్కరణ

# భూమి పూజ మహోత్సవం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన,ఒగ్గుకళా ప్రవీణులు,ఒగ్గుకళా సామ్రాట్,కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా.చుక్క సత్తయ్య గారి 8వ వర్ధంతి ని పురస్కరించుకొని విగ్రహావిష్కరణకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా కురుమ సంఘం నేతలు మరియు ఒగ్గుబీర్ల కళాకారులు అందరూ కలిసి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కంచ రాములు కురుమ,రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్ కురుమ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బాల్దే మల్లేశం,జూకంటి శ్రీశైలం,కోపా అధ్యక్షులు కడకంచి మధు,కోశాధికారి ఏంద్రు వైకుంఠం,కేమిడి ఉపేందర్, లింగాల ఘనపూర్ కురుమ సంఘం మండల అధ్యక్షులు బండ చంద్రమౌళి,జనగామ జిల్లా ఒగ్గు సంఘం అధ్యక్షులు బండి వీరస్వామి,ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్దులు,గౌరవ సలహాదారులు చౌదరిపల్లి రోషయ్య,బంద్రు సత్తయ్య,కోశాధికారి బండి ప్రవీణ్,కడకంచి ఆంజనేయులు,బర్ల అనిల్ కుమార్,లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,మండల గౌరవ సలహాదారులు చౌదరిపల్లి ఎల్లయ్య,చౌదరిపల్లి అంజయ్య,కార్యవర్గ సభ్యులు బుగ్గ శ్రీనివాస్,బడికే శ్రీనివాస్, చౌదరిపల్లి మల్లయ్య,చౌదరిపల్లి ఉపేందర్,చౌదరిపల్లి ప్రవీణ్, చౌదరపల్లి ప్రశాంత్,బండ మల్లేష్,బర్ల భరత్,జనగామ మండల సలహదారులు జాయ సత్తయ్య,బండారి చంద్రయ్య మరియు అభిమానులు పాల్గొన్నారు.



## నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన




**జగిత్యాల జిల్లా నవంబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్వయంభుగా వెలసిన కాలభైరవ సహిత అష్టభుజ దుర్గామాత అమ్మవారి శుక్రవారం నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ జరిగాయి, వేద పండితుల మధ్యలో పండగ వాతావరణం లో గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో హెూమం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి గ్రామస్తులు భారీ సంఖ్య పాల్గొన్నారు.




### ఉత్తమ రైతు అవార్డు పురస్కారం అందుకున్న

## కోనల కవిత రాములు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:**రైతు దినోత్సవం సందర్భంగా భారతీయ  పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ లో, మంచాల గ్రామానికి చెందిన, మహిళా రైతు కొనల కవిత రాములు కు తన వ్యవసాయ భూమిలో వరి సాగుకు ధన్ ధన్ 48 రకం, కూరగాయలు పండించినందుకు, ఉత్తమ రైతు పురస్కారం అవార్డును వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. మంచాల గ్రామం నుండి 26 మంది రైతులను ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త హతుల్ వారిస్, ఏర్పుల నరసింహ, అశ్వాల బాల్ రాజ్, ఏర్పుల భాష, గొరియ భాషయ్య, గొరిగే యాదయ్య, బంగారుగళ్ల వీరయ్య, చీర దానయ్య, లింగయ్య, పుల్లయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు యాచారం మండల పరిధిలోని నందనపర్తి గ్రామంలో  రైస్ మిల్ దగ్గర ప్రమాదకరంగా విద్యుత్ తీగలు చేతికందే విధంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళనలో ఉన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

## వందేమాతరం భరతమాత గౌరవానికి ప్రతీక



**షాద్‌నగర్, నవంబర్ 07(మన సాక్షి గొంతుక)**వందేమాతరం గీతం వెలువడి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ"వందేమాతరం కేవలం గీతం కాదు, ఇది భారతమాత గౌరవానికి ప్రతీక. ఈ గీతం స్వాతంత్ర్య పోరాట సైనికుల హృదయాల్లో జ్వాల నింపిన శక్తి. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, వీర సావర్కర్ వంటి మహనీయులను ప్రేరేపించి బ్రిటిష్ పాలనను కదిలించింది" అన్నారు. కొంతమంది నేటికీ ఈ గీతాన్ని వ్యతిరేకించడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. "వందేమాతరం ఏ మతానికి సంబంధించినది కాదు. ఇది మన దేశభక్తి యొక్క చిహ్నం. యువతరం ఈ గీతంలోని ఆత్మను అర్థం చేసుకుని వికసిత్ భారత్ సాధనలో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్చలం మురళి, టౌన్ అధ్యక్షుడు హరిభూషణ్, మఠం ఋషికేశ్, మల్చలం రాము, గజ్జల ప్రవీణ్, రామకృష్ణ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## గీతా కార్మీకులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, నవంబర్ 07, (మనసాక్షి గొంతుక):**ప్రభుత్వం కల్లుగీత కార్మీకులకు ఇచ్చిన హామీలను వెంటనే  నెరవేర్చాలని కల్లుగీత కార్మీక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య గౌడ్, బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చిల్పూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో నవంబర్ 28, 29, 30 న జరిగే కెజికెఎస్ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడ్ లకు పదిహేను శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏ ప్రయోజనం లేదని అన్నారు. ప్రమాదానికి గురై, చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలని అన్నారు. యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మీకునికి చేయూత పథకం ద్వారా 4 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. సంక్షేమానికి బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం కల్లుగీత కార్మీక సంఘం చిల్పూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు తాళ్లపల్లి బొందయ్య, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఘనగోని రమేష్, కనకటి రాజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారగోని వెంకన్న, కనకటి రవీందర్, బైరగోని మల్లయ్య, మాచర్ల శ్రీనివాస్,  తౌటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
శనివారం08నవంబర్2025

# తడిసిన పంటలను షరతులు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చెయ్యాలి



**తిరుమలయపాలెం నవంబర్ 7 //మన సాక్షి గొంతుక న్యూస్//**తడిసిన పంటలను కొనుగోలు చెయ్యాలని పత్తి,వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో పాలేరు డివిజన్ స్థాయి కార్యకర్తల జనరల్ బాడీలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులను సర్వేలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న అఖిల భారత రైతుకూలి సంఘం %కూ×ఖమీ% ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఆఫీస్ ముందు వేలాదిమందితో ధర్నా కార్యక్రమం చేస్తున్నామని వారు అన్నారు ఈ ధర్నాతోనైనా ప్రభుత్వం దిగివచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ జిల్లా నాయకులు శీలం సుదర్శన్, సురేష్ గొర్రెపాటి వీరస్వామి అచ్చా ఉప్పలయ్య పి నాగయ్య నరసింహ నాగరాజు రామస్వామి శ్రీకాంత్ వెంకన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 16 న పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తారు.




**మన సాక్షి గొంతుక గోదావరిఖని** గోదావరిఖని సింగరేణి ఏరియా.నవంబర్ చివరిలో మెడికల్ బోర్డు ను నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించింది.ఈ నెల 10 న డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశం, 11 న జేసిసి సమావేశాలు జరుగుతాయి.సి అండ్ ఎండి ని కలిసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు.సింగరేణి లో మెడికల్ ఫిట్ ఐన కార్మికుల డిపెండెంట్ లకు పెండింగ్ లో ఉన్న ఉద్యోగ నియామక ఉత్తర్వులు నవంబర్ 16 న కొత్తగూడెం లో యాజమాన్యం జారీ చేసేందుకు అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శుక్రవారం వారు హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి అండ్ ఎండి ని మరియు డైరెక్టర్ ఫా లను కలిగి కార్మికుల సమస్యల పై చర్చించగా పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. ముఖ్యంగా గత ఏడు నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డును ఈ నెలాఖరిలోపు పెట్టుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. అదేవిధంగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ ఐన ఉద్యోగుల వారసులు మెడికల్ ఫిట్ అయి పోస్టింగ్ కొరకు ఎదురుచూస్తున్న దాదాపు 473 మంది నవ యువకులకు ఈనెల 16 న కొత్తగూడెంలో పోస్టింగ్ ఆర్డర్స్ అందచేస్తారని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో ప్రణాళిక ప్రకారం జరిగే చైర్మన్ అండ్ మేనేజింగ్, డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం ఈనెల 10 న మరియు జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం 11న జరుపుటకు ఒప్పుకొన్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కార్మికుల పెండింగ్ సమస్యలను స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇంకా అధికారులను కలిసిన వారిలో ముస్కే సమ్మయ్య తదితరులు ఉన్నారు



# స్టేషన్ ఘన్‌పూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా చంద్రమౌళి

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 07, (మనసాక్షి గొంతుక):**స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల జులైలో ప్రారంభమైనప్పటికీ ప్రస్తుతం ఇందులో 98 మంది విద్యార్థులు బీఏ, బీకాం బీఎస్సీ కోర్సులను అభ్యసిస్తున్నారని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎంతో చారిత్రాత్మకమైన పట్టణమని ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు కావడం ఈప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అధ్యాపకులు బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించాలని సుచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సువాసిని, డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ బాలరాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ప్రొఫెసర్ చంద్రమౌళిని అభినందించారు.



# దళితుల పాత ముత్యాలమ్మ గుడి స్థలాన్ని కాపాడాలి

## అదే స్థలంలో కొత్త గుడి నిర్మాణం చేయాలి : కెవిపిఎస్ డిమాండ్

**తిరుమలాయపాలెం, నవంబర్ 07 //మన సాక్షి గొంతుక న్యూస్//**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత 50 సంవత్సరాలుగా దళితులు పాత ముత్యాలమ్మ గుడిని పూజిస్తూ ఆరాధిస్తున్నారు. అయితే అట్టి స్థలాన్ని ప్రభుత్వం ఫెన్సింగ్ వేసి స్వాధీన పరుచుకోవడానికి ప్రయత్నించడం పట్ల కెవిపిఎస్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దళితుల ఆరాధన స్థలంగా ఉన్న గుడి కబ్జాకు గురవుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు.పాత స్థలంలోనే స్థలాన్ని కేటాయించి కొత్త గుడి నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మనో గౌరవాన్ని కించపరిస్తే ఊరుకోమని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను, కొలిక పొంగు వెంకటనారాయణ, ఏపూరి వరదయ్య, రాఘవులు, కొమ్ము వెంకన్న, బుచ్చి రాములు, రాము, వీరన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవి బహుకరణ

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 07, (మనసాక్షి గొంతుక):**స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి తన మనుమని పుట్టిన రోజు సందర్భంగా అదే పాఠశాలకు స్మార్ట్ టీవిని బహుకరించారు. శుక్రవారం విద్యార్థుల సౌకర్యార్థం మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య చేతుల మీదుగా స్మార్ట్ టీవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలకు టీవిని బహుకరించడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు డిజిటల్ తరగతుల నిర్వహణకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సునీల్, చంద్రమౌళి, ఎంఆర్సీ సిబ్బంది గిరి, లవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**షాద్ నగర్, నవంబర్ 07(మన సాక్షి)**కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెట్టమోని రామయ్యకు ఇందిరమ్మ హౌసింగ్‌లో భాగంగా ఇల్లు మంజూరు కావడంతో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూఅర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్ల నిర్మాణం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. గ్రామ ప్రజలు, నాయకులు కలిసి సహకరిస్తే గ్రామ అభివృద్ధి దిశగా మరిన్ని పనులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏర్పుల లింగం ముదిరాజ్, వట్టేల లింగం యాదవ్, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ "ప్రజల నినాదం"



**తిరుమలాయపాలెం, నవంబర్ 07 //మన సాక్షి గొంతుక న్యూస్//**
తిరుమలాయపాలెం: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న వెంగళరావు డివిజన్ ప్రజలు, చిరు వ్యాపారస్తులు తాతా మధుసూదన్ కు ఆత్మీయ స్వాగతం పలికారు. తాము బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నామని, కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతామని, తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నామని తెలిపారు.తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణలో సుస్థిర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమైందని అన్నారు. రైతు బంధు, దళిత బంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి మార్గాన్ని కొనసాగించేందుకు మాగంటి సునీతమ్మకు భారీ మెజారిటీతో గెలుపు కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు.

# అమ్మ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి






మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం అన్నారు.పట్టణంలోని సంజయ్ నగర్‌లో ఉన్న జనగామ అమ్మ ఫౌండేషన్ కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా అనాథలు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్,ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షుడు మంతెన మణికుమార్‌ను అభినందించి అమ్మ ఫౌండేషన్ క్యాంటీన్‌కు ప్రతిరోజు అన్నదానానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.నేటి యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అమ్మ ఫౌండేషన్ బృందానికి పిలుపునిచ్చారు.తెలంగాణ కార్యకర్త వి.రాజేందర్,అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కోయ్యడ రవి,గుగులోతు ప్రభాకర్,వట్టిపల్లి స్వామి,బొట్ల సామ్సన్,గొల్లూరి చందు పాల్గొన్నారు.




# సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని. కోల్ మైన్స్ ఏరియా.విడుదల చేసిన సర్క్యులర్ కార్మికులను ఆందోళన గురి చేస్తుందనీ.. అలాగే భయాందోళనలకు చేస్తుందని టీబీజీకే అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 15న వార్నింగ్ లెటర్ సస్పెన్షన్ నుంచి ఇంక్రిమెంట్లు కోత, డిస్మిస్ వరకు రెండున్నర నెలలోనే ప్రక్రియ పూర్తి చేయాలనే సర్కులర్ కార్మికులనుభ యాందోళనకు గురిచేస్తుందన్నారు. ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదనీ .. అడుగుతే దానికి దానికి షెడ్యూల్ లేదని, 16, 16 నెలల సర్వీస్ మిగిలిపోయినదనీ, ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదు అని అడుగుతే దానికి షెడ్యూలైదనీ, సంవత్సరమైన కాలమైన తర్వాత కూడా అన్ని రకాల ఇంటర్వ్యూలు మెడికల్ పూర్తయి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నా రన్నారు. విలేకరుల సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కోశాధికారి చెల్పురి సతీష్, జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వాసర్ల జోసెఫ్, రొడ్డ సంపత్, పల్లె సురేందర్, మురళీకృష్ణ, వెంకట్ రెడ్డి రమేష్ పులిపాక శంకర్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం



తిరుమలాయపాలెం నవంబర్ 07 //మన సాక్షి గొంతుక న్యూస్//

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు విద్యార్థుల తమ ఓజేటి కార్యక్రమంలో భాగంగా వృత్తి నైపుణ్యాల పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఉపేంద్ర ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా క్రాఫ్ ప్రొడక్షన్ కోర్స్ విద్యార్థులు వ్యవసాయకి అనువైన ఉత్తమ విద్య విత్తన వంగడాలను ఎంపిక మరియు వాటి సాగు పద్ధతులపై అవగాహన పొందారు. మరోవైపు ఇంజనీరింగ్ కోర్స్ విద్యార్థులు యంత్రాలను ఉపయోగించి ఐరన్ మెటీరియల్ కటింగ్ ఫిట్టింగ్ శెట్టి పద్ధతులు వంటి సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించారు. విద్యార్థులు శిక్షణ ద్వారా ప్రయోగత జ్ఞానాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సద్విని యోగం చేసుకునేందుకు ప్రారంభ పొందుతారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడితే ఇలాంటి ఓజోటి శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు వ్యక్తిగత వికాసానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఉపేంద్ర,అధ్యాపకులు చంద్రమౌళి, శ్రీనివాసరావు,ఉపేంద్ర చారి, వీరభద్రం,చామకూరి ఉపేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాచారం, బండ రావిరాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి. శుక్ర వారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అబ్దుల్లాపూర్మెట్ మండలం లోని బాచారం, బండ రావిర్యాల పీసీసీ సెంటర్ లను సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.తనిఖీ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలోపే చెల్లింపులు జరగాలని, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు ఉండేలా చూసుకోవాలని, తెలిపారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లర్లకు పంపించాలని, తూకం వేసి మిషన్లు, గన్ని బ్యాగులను టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం మంగళ్ పల్లి లోని జయలక్ష్మి రైస్ మిల్లును తనిఖీ చేసారు. అదనపు కలెక్టర్ వెంట డి సి ఎస్ ఓ వనజాత, డిఎంఓ హరీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకల్లో పాల్గొన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న





మన సాక్షి ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం,కె.యస్ గార్డెన్స్,మదారిగూడెం నందు పొదిల శ్రీనివాస్ – సుజాత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు సుష్మ – వెంకటేష్ లను ఆశీర్వదించిన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న తిరుమలగిరి సాగర్ మండల కేంద్రము వాస్తవ్యులు అయినటువంటి కూన్ రెడ్డి నాగిరెడ్డి – నాగమ్మ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వరుడు వినయ్ రెడ్డి ని ఆశీర్వదించిన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, ఆదిరెడ్డి(యల్.ఐ.సి),షేక్ అబ్దుల్ కరీం, రమేష్ చారి,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ధ్యాన శిక్షణ అవగాహన సదస్సు.

తిరుమలాయపాలెం నవంబర్ 07 //మన సాక్షి గొంతుక న్యూస్//బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో పిరమిడ్స్ పీచువల్ జ్ఞాన హింస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ అవకాశ అవగాహన సదస్సు తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులకు యోగా వలన ఉపయోగాల గురించి సదస్సు నిర్వహించడం జరిగింది.చివరిగా ప్రతి ఇంటిలోను ఒక పిరమిడ్ ఏర్పాటు చేసి రోజుకు కనీసం 30 నిమిషాల పాటు ధ్యానం చేయటం వలన జీవితంలో శాంతి సమతుల్యత ఆరోగ్యాన్ని పొందవచ్చునని పిలుపునిచ్చారు.డిసెంబర్ 21 నుండి డిసెంబర్ 31 వరకు యోగా డే సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామం తిరుగుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలను ప్రతి ప్రభుత్వ ఆఫీసులను పలకరిస్తూ ఆఫీసులలో ఉద్యోగులకు స్కూలు స్కూళ్లలో పిల్లలకు యోగ డే యొక్క విశిష్టతను యోగా చేయటం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,వ్యవస్థాపక అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ, జ్ఞానరత్న గంగాధర్,హరీష్, జంగాల కృష్ణ, వెన్న బోయిన వెంకన్న,తాటికొండ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు



# గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు శ్రీకారం

కల్వకుర్తి, మన సాక్షి / ఉమ్మడి పాలమూరు జిల్లా:కల్వకుర్తి పట్టణంలో చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నాంది పలికారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పురాతన దేవాలయాల పునరుద్ధరణ, సంస్కృతిక వారసత్వ పరిరక్షణలో భాగంగా గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందించారు.శివాలయం పక్కనే ఉన్న పురాతన కోనేరు పరిస్థితిని పరిశీలించిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, “కోనేరు శుభ్రపరిచినట్లయితే ఆలయ సౌందర్యం మరింతగా వెలుగులోకి వస్తుంది. ఇది కేవలం పునర్నిర్మాణ కార్యక్రమం కాదు, మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు పునరుత్తేజం ఇచ్చే ప్రయత్నం” అని తెలిపారు.అమ్మపల్లి దేవాలయ పునరుద్ధరణకు నమూనాగా చేసిన పనులను ప్రస్తావిస్తూ, అదే తరహాలో గచ్చుబావి శివాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు.భక్తి పర్యాటకానికి ఊతం,శివాలయ అభివృద్ధితో స్థానిక స్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటకం పెరగడంతో పాటు, భక్తుల రాకపోకలు పెరగనున్నాయని రాఘవేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. “దేవాలయాలు మన ఆచారాలు, ఆత్మీయతను ప్రతిబింబించే సాంస్కృతిక కేంద్రాలు. వాటి పరిరక్షణ అందరి బాధ్యత” అని అన్నారు.ఫౌండేషన్ కార్యాచరణలో కోనేరు శుద్ధి ఆలయ పరిసరాల పరిశుభ్రత దీపస్తంభాల నిర్మాణం భక్తుల కోసం మౌలిక సదుపాయాలు హరిత హారం కార్యక్రమంవంటి అంశాలు భాగంగా ఉండనున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, సాయి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు, ప్రజలు ఈ నిర్ణయాన్ని హర్షంతో స్వాగతిస్తున్నారు




# ఘనంగా నూట యాభైవోవ వందేమాతరం దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.అలాగే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డెభై ఐదు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా ఘనంగా ఉత్సవం జరిగింది.... వందేమాతరం జాతీయ గీతం నూట యాభైవోవ వేడుకలు, భారత స్కౌట్ అండ్ గైడ్స్ డెభై అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక అడ్డగుంటపల్లి లోని శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ హై స్కూల్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ముందుగా వందేమాతరం జాతీయ గీతాలాపన చేసి, జాతీయ గీతం వందే మాతరం నూటయాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులందరికి, పోషకులందరికి శుభాకాంక్షలు తెలిపినారు. అలాగే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డెభై అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రిన్సిపాల్, స్కౌట్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ సూర్యదేవర జ్యోతి- వెంకటేశ్వరరావు ర్యాలీ తీసి కార్యక్రమాలను ఉద్దేశించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.